మే 20, 2005

# రిలీఫ్/సేవింగ్స్ బాండ్ల పై వడ్డీ/అసలు మొత్తాల చెల్లింపులో జరిగే జాప్యాలకు పరిహారం

భారతీయ రిజర్వు బ్యాంకు, రిలీఫ్/సేవింగ్స్ బాండు ఖాతాదారులకు అసలు లేదా వడ్డీ చెల్లింపులలో జరిగే జాప్యాలకు పరిహారం చెల్లించవలసిందిగా బ్యాంకులకు నేడు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న సేవింగ్స్ బ్యాంకు ఖాతాలపై చెల్లించే వడ్డీ రేటు ప్రకారం, ఈ పరిహారాన్ని జాప్యమైన కాలానికి లెక్కించి చెల్లిస్తారు. ఒకవేళ, రిజర్వు బ్యాంకు కార్యాలయాల్లో ఈ జాప్యం జరిగితే వారు కూడా ఈ పరిహారాన్ని ఇదే రీతిలో చెల్లించవలసి ఉంటుందని బ్యాంకు ఒక ప్రకటనలో తెలిపింది.

పెట్టుబడిదారులకు మరింత మెరుగైన సేవలను అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకులను ఉద్దేశించి రాసిన ఒక లేఖలో ఈ విషయాన్ని పేర్కొన్నారు.

రిజర్వు బ్యాంకు నిబంధనలు ప్రకారం బ్యాంకులు నాన్ క్యుములేటివ్ (అసంచిత) బాండ్ లబ్ధి దారులకు వడ్డీ వారెంట్లను గడువు తేదీకి ఒక నెల ముందుగా పంపాలి. అలాగే గడువు తీరిన క్యుములేటివ్ బాండ్ల విలువ మొత్తాన్ని కూడా ముందుగా పెట్టుబడిదారునకు అందేలా చూడాలి. గడువు తీరిన బాండ్లను పెట్టుబడిదారుడు డిస్చార్జి చేసి సమర్పించిన పక్షంలో అది తీసుకున్న తేదీ నుండి అయిదు స్పష్టమైన పని దినాలలో బాండ్ల

మొత్తాన్ని పంపించవలసి ఉంటుంది.

**అల్సన కిల్లావాలా**
చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన  : 2004 - 2005/1220